కేటీఆర్‌కు త్రైత సిద్ధాంత గ్రంథాలు

కేటీఆర్‌కు గ్రంథాలను అందజేస్తున్న మంతటి వెంకటయ్య

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 13: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు గురువారం త్రైత సిద్ధాంత గ్రంథాలను భగవద్గీత ప్రచార బృందం అందజేసింది. హైదరాబాద్ నందీనగర్‌లోని కేటీఆర్ స్వగృహంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జిల్లా కమిటీ తరపున వెంకటయ్య ఆధ్వర్యంలో సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి గ్రంథాలు అందజేశారు. ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ప్రబోధ, సుబోధ, త్రైత సిద్ధాంత భగవద్గీత అను మూడు గ్రంథాలను కేటీఆర్‌కు అందించారు. ఈ సందర్భంగా కేటీర్ మాట్లాడు తూ గురువు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు తాడిపత్రిలో ప్రబోధాశ్రమం నెలకొల్పి ప్రచారంలో అనేకమంది హిందువులు పాల్గొనేటట్లు చేయడం గొప్పవిషయమని గుర్తు చేసినట్లు బృందం సభ్యులు పేర్కొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

ప్రమోషన్ పొందిన హెడ్‌కానిస్టేబుళ్లను అభినందిస్తున్న ఎస్పీ గైక్వాడ్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 13: విధులపై నిర్లక్ష్యం వహించకుండా అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సూచించారు. గురువారం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుళ్లుగా ప్రమోషన్ పొందిన నలుగురి సిబ్బందికి ఎస్పీ పట్టీలు ధరింపజేసి శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో ఎలాంటి ఆటుపోట్లు ఉన్నా ఎదుర్కొని పనిచేసి గుర్తి ంపు తెచ్చుకోవాలన్నారు. హెడ్‌కానిస్టేబుళ్లు గా శ్యాంసుందర్, నాగర్‌కర్నూల్ పీఎస్‌కు చెందిన సురేందర్, కల్వకుర్తి వెంకటేష్, అచ్చంపేట పీఎస్‌కు చెందిన పర్వతాలుకు ఎస్పీ పట్టీలు ధరించి శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామీణ అంతర్గత రోడ్లకు మహర్దశ

- ఎమ్మెల్యే వంశీకృష్ణ

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష

లింగాల, ఫిబ్రవరి 13: గ్రామీణా ప్రాంతాల అంతర్గత రోడ్లకు మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని ధారారం, రాయవరం, కేసీ తండా, అంబట్‌పల్లి, జీలుగుపల్లి, సూరాపూర్, అప్పాయిపల్లి, మాడాపూర్, వల్లబాపూర్ గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే వంశీకృష్ణ సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం సీసీ రోడ్ల నిర్మాణాలకు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్‌రావు, కొండల్‌రావు, శ్రీనివాస్‌రాథోడ్, రాజులు, ఇందిరమ్మ, విజయలక్ష్మి, వెంకటయ్య, బాలు, యాదయ్య, సుధాకర్‌గౌడ్, దస్తగిరి, గోపాల్, శివ, పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

అమ్రాబాద్, ఫిబ్రవరి 13 : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. గురువారం పదర మండలంలోని ఇప్పలపల్లి, గానుగపెంట గ్రామసభల్లో జరిగిన రివ్యూ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రజాపాలనలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అన్ని రకాలుగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మద్దిమడుగు ఆలయ చైర్మన్ రాములునాయక్, అధికారులు పాల్గొన్నారు.

నిధులు దుర్వినియోగం చేస్తే చర్యలు

చారకొండ, ఫిబ్రవరి 13 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు దుర్వినియోగానికి పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని అదనపు డీఆర్డీవో రాజేశ్వరి హెచ్చరించారు. గురువారం మండలంలోని మర్రిపల్లిలోని ఎమ్మార్సీ భవనంలో సామాజిక తనిఖీ మండల ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ఉపాధిహామీ పథకంలో ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు జరిగిన పనులకు గానూ ఖర్చు రూ.2కోట్ల5లక్షల90 వేలకు సామాజిక తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. సామాజిక తనిఖీ బృందం ఎస్ఆర్పీ నర్సయ్య ఆధ్వర్యంలో మండలంలో 17 గ్రామ పంచాయతీల్లో ఉపాధిహామీలో జరిగిన వివిధ రకాల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారని, మండలంలో జరిగిన పనుల్లో రూ. 57,666 దుర్వినియోగమైనట్లు పేర్కొన్నారు. నిధులు దుర్వినియోగానికి పాల్పడిన టీఏ, ఎఫ్ఏలకు రూ.28వేలు జరిమానా వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీ చంద్రశేఖర్, డీవీవో నసీరోద్దీన్, ఏవీవో రాజు, ఏపీవో లక్ష్మయ్య, జంగయ్య, ఈసీ రవినాయక్, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

చారకొండ, ఫిబ్రవరి 13: ఆటోలో పరిమితిని మించి ప్రయాణికులను తరలించొద్దని, వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని ఎస్సై శంషోద్దీన్ సూచించారు. గురువారం మండలంలోని జాతీయ రహదారి టోల్‌ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు డ్రైవింగ్ చేయడంతో ఎక్కువగా ప్రమాదాల భారిన పడుతున్నారన్నారు. మద్యం తాగి పట్టుబడితే కఠిన చర్యలుంటాయన్నారు. వాహనదారులు తమ వెంట తప్పనిసరిగా ఇన్స్‌రెన్స్, ఆర్సీ, లైసెన్స్ తదితర పత్రాలు ఉండాలని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి నడపాలన్నారు. తనిఖీలో పీసీలు మల్లేశ్, రవి తదితరులు ఉన్నారు.

లైంగిక వేధింపుల నుంచి రక్షిద్దాం

లింగాల, ఫిబ్రవరి 13 : లైంగిక వేధింపుల నుంచి మహిళలు, యువతులు, పిల్లలను రక్షించే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని షీటీం హెడ్ కానిస్టేబుల్ పద్మ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీటీం ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లైంగిక వేధింపులకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. షీటీం సభ్యులు వెంకట్‌నాయక్, ఎంఈవో బషీర్‌అహ్మద్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

కొల్లాపూర్‌రూరల్, ఫిబ్రవరి 13 : కొల్లాపూర్ మండలం ఎల్లూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు రఘువర్ధన్‌రెడ్డి, మునీశ్వర్, శ్రీకాంత్, వెంకటస్వామి పాల్గొన్నారు.

ఇండ్ల ఎంపికలో పారదర్శకత పాటించాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 13: జిల్లాలోని ప్రతి గ్రామంలో ఇల్లు లేని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ బదావత్ సంతోష్ ఎంపీడీవోలను ఆదేశించారు. గురువారం జిల్లా పరిషత్‌లో అదనపు కలెక్టర్ దేవసహాయం, డిప్యూటీ సీఈవో గోపాల్‌నాయక్, ఎంపీడీవోలతో ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష నిర్వహించారు. నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని, అనర్హులకు మంజూరు చేసే ప్రసక్తేలేదన్నారు. మోడల్ హౌస్ పనులను నాణ్యతతో చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఇండ్లు లేని పేదలకు ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రానున్న ఎండాకాలంలో నీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట మరమ్మతు పూర్తి చేసేందుకు కావాల్సిన ప్రణాళికలను రూపొందించాలని ఎంపీడీవోలకు కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యం, పచ్చదనంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామాలను సందర్శించి పంచాయతీ కార్యదర్శులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. సమావేశంలో ఆయా మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులతో సమావేశం

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి13: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల అధ్యక్షులతో గురువారం ఎంపీడీఓ వెంకట్రాములు నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల జాబితాపై ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు సూచిస్తే స్వీకరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

15న కబడ్డీ జిల్లా జట్లు ఎంపిక

ఉప్పునుంతల, ఫిబ్రవరి 13 : మండలంలోని వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 15వ తేదీన జిల్లా సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక చేయనున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఎంపికలకు వచ్చే క్రీడాకారులు తేదీ 01-04-2009 తర్వాత జన్మించి బాలబాలికలు 55 కేజీల లోపు బరువు ఉండి ఆధార్ కార్డు, ఎస్ఎస్సీ మెమో, బోనోఫైడ్ సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలన్నారు. ఎంపికలకు వచ్చే క్రీడాకారులు ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేశ్ 9951629694, మోహన్‌లాల్ 9912524385 నెంబర్లను సంప్రదించాలని ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ తెలిపారు.

నష్టపరిహారం అందజేత

బాధితుడికి నష్టపరిహారం అందజేస్తున్న అధికారులు

అమ్రాబాద్, ఫిబ్రవరి 13 : పదర మండలం మద్దిమడుగు రేంజ్‌లో ఎలుగుబంటి దాడిలో గాయపడిన అంజయ్య కుటుంబానికి అమ్రాబాద్ టైగర్ రిజర్వు తరపున నష్టపరిహారాన్ని మద్దిమడుగు ఎఫ్ఆర్వో మహేందర్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా కాశరాజుపల్లికి చెందిన బద్దల అంజయ్యను మూడు నెలల కిందట మద్దిమడుగు రేంజ్ పరిధిలో ఎలుగుబంటి దాడిచేసి తీవ్రంగా గాయపర్చిందని, అందుకు ఏటీఆర్ తరపున తన కుటుంబానికి అతని స్వగ్రామంలో రూ.4లక్షల నష్టపరిహారాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అటవీ అధికారులు గీత, గణేశ్ పాల్గొన్నారు.

తరగతి గదికి తాళం వేయడంపై విచారణ

లింగాల, ఫిబ్రవరి 13 : మండలంలోని శాయిన్‌పేట

తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈవో

ప్రాథమికోన్నత పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న శరత్ అనే బాలుడిని బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు గదిలో తాళం వేసి వెళ్లిపోయిన ఘటనపై గురువారం ఎంఈవో బషీర్‌అహ్మద్ విచారణ చేపట్టారు. విద్యార్థి తల్లిదండ్రులను, గ్రామస్తుల సమక్షంలో పాఠశాల హెచ్ఎం గణేశ్, ఉపాధ్యాయులను విచారించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులందరిని మధ్యాహ్నం 3:30గంటల సమయంలో స్టడీ అవర్ పెట్టగా శరత్ అనే బాలుడు చీకటిగా ఉన్న గదిలో నిద్రిస్తున్నది గమనించలేకపోవడంతో ఈ ఘటన జరిగినట్లు తెలిపారు. ఈ ఘటన కావాలని చేసింది కాదని ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని లేనియేడల చర్యలు తప్పవని హెచ్చరించారు.

మోటివేషన్ తరగతులు

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 13 : జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో ఉన్న ప్రభుత్వ డిగ్రీ, పీజీ(ఆర్ట్స్ అండ్ కామర్స్)కళాశాలలో ఐఏసీ(ఇండియన్ అకాడమీ ఆఫ్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్)కు సంబంధించిన అవేర్నెస్ మోటివేషన్ తరగతులు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటనెన్స్ ఇంజనీర్ కుమారి మహిత హాజరై ఎయిర్‌లైన్స్ ఉద్యోగాలకు ఇతర పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ కృష్ణయ్య, వైస్ ప్రిన్సిపాల్ ధర్మ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం..

- మంత్రి జూపల్లి కృష్ణారావు

కబడ్డీ జట్టు సభ్యులతో మంత్రి జూపల్లి కృష్ణారావు

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 13: మండలంలోని దేవునితిర్మాలపూర్‌లో జరిగిన అంతర్రాష్ట్ర కబడ్డీ, ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు స్థానిక క్రీడాకారులను, సమీప గ్రామస్తులను అల్లరించాయి. అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీలతో గ్రామంలో సందడి నెలకొన్నది. తెలంగాణ రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి కబడ్డీ క్రీడాకారులు దేవునితిర్మాలపూర్ గ్రామానికి రావడంతో స్థానిక క్రీడాకారులకు ఉత్సాహాన్ని ఇచ్చింది. కబడ్డీ పోటీల్లో ప్రథమ బహుమతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా గెలుపొందగా, ద్వితీయ బహుమతి హైదరాబాద్‌కు గెలుపొందింది. ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రథమ బహుమతి కల్వకోలు, ద్వితీయ బహుమతి గంట్రాపల్లి జట్లు గెలుపొందాయి. పోటీల ముగింపు సందర్భంగా బుధవారం రాత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ సభ్యులు జగదీశ్వర్ రావు, మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్‌లు క్రీడాకారులను పరిచయం చేసుకొని గెలుపొందిన జట్లకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, నిర్వాహకులు రమేశ్, బాలలింగాచారి, విష్ణు, పాల్గొన్నారు.

అడవిలో సారా తయారీ స్థావరాలు

- అనుమానం రాకుండా బట్టీల ఏర్పాటు
- ఎట్టకేలకు గుర్తించిన ఎక్సైజ్ అధికారులు
- కాలినడకన కిలోమీటర్లు నడిచి ధ్వంసం

బెల్లం పానకాన్ని ధ్వంసం చేస్తున్న సీఐ, సిబ్బంది

అచ్చంపేట, ఫిబ్రవరి 13 : సారాతయారీ కోసం అక్రమార్కులు ఎవరికీ అనుమానం రాకుండా నల్లమల అడవిని స్థావరంగా చేసుకుంటున్నారు. అడవి ప్రాంతంలో పలువురు కొంతకాలంగా స్థావరాలు ఏర్పాటు చేసుకున్నారు. పదర మండలంలో పక్కనే ఉన్న అటవీప్రాంతంలోని ఇరుకలోని వంపు వాగు ఒడ్డున సారా తయారీ కోసం స్థావరాలు ఏర్పాటు చేసుకున్నారు. అక్కడికి వెళ్లాలంటే నాలుగు కిలోమీటర్లు కాలినడకన రాళ్లు, గుట్టల మధ్య నుంచి వెళ్లాలి. వాగు నుంచి ఎప్పుడు నీళ్లు ప్రవహిస్తూ ఉంటాయి. అక్కడ అడవి జంతువులు తిరుగుతూ ఉంటాయి. అలాంటి ప్రదేశాన్ని ఎన్నుకోని సారాతయారీ చేస్తున్నారు. కాగా సమాచారం అందుకున్న అచ్చంపేట ఎక్సైజ్ సీఐ కృష్ణయ్య తన సిబ్బందితో సారా స్థావరాలపై దాడి చేశారు. పదర ఊరి బయటనుంచి 4కిలో మీటర్లు నడిచివెళ్లి వాగు వెంబడి ఉన్న ఐదు బట్టీలను గుర్తించి డ్రమ్ములో ఉన్న దాదాపు 500 లీటర్ల బెల్లం పానకం, అక్కడున్న సామగ్రిని ధ్వంసం చేసినట్లు సీఐ సూర కృష్ణయ్య తెలిపారు. ఈ దాడిలో ఎస్సైలు విశ్వనాథ్, కార్తీక్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులను ఆదుకోవాలి

- సీపీఎం జిల్లా నేత బాలస్వామి

న్యాయం చేయాలని దీక్షలో కూర్చున్న నిర్వాసితులు

చారకొండ, ఫిబ్రవరి 13: కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా బైపాస్ నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా నేత బాలస్వామి అన్నారు. నిర్వాసితులు తమకు న్యాయం చేయాలని చేపట్టిన దీక్షలు గురువారం మూడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బైపాస్‌తో నిరుపేదలు ఇండ్లు కోల్పోయి రోడ్డున పడితే కనీసం అధికారులు, ప్రజాప్రతినిధులు కనీకరం చూపడం లేదన్నారు. తమ సమస్యలపై ఆర్డీవో, కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. తమకు ఏలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఇండ్లను నెలమట్టం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొంత పరిహారం అందించి చేతులు దులుపుకున్నారని చెప్పారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే నిరవధిక దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నిర్వాసితులు కిరణ్, అలివేల, చిట్టెమ్మ, చంద్రకళ, లాలమ్మ, సుమతమ్మ, వెంకటమ్మ, అశోక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కేసీఆర్ ముందుచూపుతో బలంగా తెలంగాణ

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రఘువర్ధన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న రఘువర్ధన్‌రెడ్డి

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 13 : తెలంగాణ రాష్ట్ర దశ, దిశను మార్చిన నాయకుడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముందుచూపు మూలంగా ఈరోజు తెలంగాణ రాష్ట్రాన్ని దుష్టశక్తులు దెబ్బతీయాలని చూసినా బలంగా నిలబడి ఉందని బీఆర్ఎస్ నాయకుడు రఘువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దకొత్తపల్లి మండలం దేవుని తిర్మాలపూర్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పునాది పడినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, నాయకులు బాబు, లాలు పాల్గొన్నారు.

సరోజిని నాయుడికి ఘన నివాళి

అమ్రాబాద్, ఫిబ్రవరి 13 : పదర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం సరోజిని నాయుడు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఆంగ్లభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని లైయన్స్ క్లబ్ అచ్చంపేట వారి ఆధ్వర్యంలో పదర ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వంకేశ్వరం ఉన్నత పాటశాల, కేజీబీవీ రాయలగండిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యుడు విజయ్‌కుమార్, వైద్యులు యూఎల్ చారి, జోన్ చైర్మన్ శివ, శ్రీనివాస్, శివశంకర్, కామిశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట మండలంలో

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 13: స్వాతంత్ర సమరయోధురాలు సరోజిని నాయుడు జయంతి సందర్భంగా గురువారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జీహెచ్ఎం సత్యనారాయణశెట్టి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంగ్లిష్‌పై పట్టు సాధించాలి

వాటర్‌బాటిళ్లను అందిస్తున్న ఉపాధ్యాయులు

కల్వకుర్తిరూరల్, ఫిబ్రవరి13: ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు ఇంగ్లిష్ భాషపై పట్టుసాధించాలని తద్వారా వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని హెచ్ఎం ధర్మేందర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని తర్నికల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంగ్లిష్ భాష గొప్పతనం, మాట్లాడే విధానంపై విద్యార్థులకు సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఇంగ్లిష్ ఉపాధ్యాయురాలు విద్యార్థులకు వాటర్ బాటిల్స్‌ను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జంపుల శ్రీనివాసులు, బాల్‌రాజ్, హరిత, భవాని, శ్రీను, పీఈటీ కవిత తదితరులు ఉన్నారు.

అచ్చంపేట మండలంలో..

అచ్చంపేటరూరల్, ఫిబ్రవరి 13 : మండలంలోని ఐనోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా ఆంగ్ల భాష దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు సరోజిని నాయుడు జయంతి పురస్కారించుకోని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీహెచ్ ఎండీ బాలస్వామి మాట్లాడుతూ భారతదేశంలో ఆ కాలంలో ఆంగ్ల భాషపై పట్టుసాధించి ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. విద్యార్థులకు ఆంగ్ల పదాలపై పరీక్ష నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి తరగతుల వారీగా బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు రాములు, శ్రీనివాస్‌గౌడ్, బలరాం, నాను, సూర్యనారాయణ, రవి పాల్గొన్నారు.

మున్సిపల్ గ్రామాలు ఇక గ్రామ పంచాయతీలు

కొల్లాపూర్, ఫిబ్రవరి 13 : కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 14, 15 వార్డుల్లో ఉన్న బోయలపల్లి, తాళ్ల నర్సింహపురం గ్రామాలను గ్రామ పంచాయతీలుగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ గుర్తిస్తూ ఓటర్ల జాబితా అభ్యంతరాలపై షెడ్యూల్‌ను గురువారం ప్రకటించింది. శుక్రవారం వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రచురణ చేస్తున్నారు. శనివారం జిల్లా స్థాయి అధికారులతో, రాజకీయ పార్టీలతో, ఆదివారం మండల స్థాయి అధికారులతో, రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయనున్నారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు వచ్చిన అభ్యంతరాలను సోమవారం జిల్లా పంచాయతీ అధికారి ద్వారా తొలగిస్తారు. 18వ తేదీ ప్రాదేశిక నియోజకవర్గ వారీగా ఓటర్ల జాబితాను తయారు చేసి మండల స్థాయి, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో తనిఖీ నిమిత్తం ప్రచురణ చేయనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలిపింది.

గురుకులంలో ఇద్దరి విద్యార్థినులకు అస్వస్థత

- తెలకపల్లి ప్రైవేట్ దవాఖానలో చికిత్స అందిస్తున్న వైద్యులు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 13 : తెలకపల్లి మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఇద్దరు అస్వస్థతకు గురయ్యారు. బుధవారం భోజనం చేసిన అనంతరం ఇద్దరు ఏడో తరగతి విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. కడుపునొప్పితో బాధపడుతుండగా.. సిబ్బంది వారిని హుటాహుటినా స్థానిక ప్రైవేటు దవాఖానకు తరలించారు. పరీక్షించిన డాక్టర్లు ఇద్దరిలో చందన అనే విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. మరో విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. అయితే విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాలేదని, కడుపునొప్పి రావడంతో దవాఖానకు తీసుకెళ్లినట్లు ప్రిన్సిపాల్ రష్మి తెలిపారు. కొందరు కావాలనే ఫొటోలు తీసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అందరికీ ఒకే భోజనం పెట్టామని, ఇద్దరికే ఎందుకు ఇలా జరుగుతుందని అన్నారు.

ఈ ఫైలింగ్‌తో సమయాభావం

మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి రాజేశ్ బాబు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి13: సు ప్రీంకోర్టు, హైకోర్టులలో ఈ ఫైలింగ్ విధానం అమలులో ఉందని, ఈ ఫైలింగ్‌తో సమయాభావం, ఖర్చు తగ్గుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేశ్‌బాబు అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఈ ఫైలింగ్ గురించి జిల్లాలో ఉన్న బార్ అసోసియేషన్ సభ్యులందరికీ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఫైలింగ్ విధానంతో పేపర్ విధానానికి స్వస్తి చెప్పవచ్చని తెలిపారు. సివిల్ జడ్జిలు సబిత, శ్రీదేవి, జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

బోయాపూర్‌లో డిజిటల్ క్రాప్ సర్వే

బిజినేపల్లి, ఫిబ్రవరి 13: మండలంలోని బోయాపూర్‌లో గురువారం వ్యవసాయ విస్తరణాధికారి శారద డిజిటల్ క్రాప్ సర్వేను నిర్వహించారు. ప్రతి సర్వే నంబర్‌లోని సబ్ డివిజన్ తిరిగి రైతులు యాసంగిలో పండించిన పంటను ఫొటో చిత్రీకరణ చేసినట్లు తెలిపారు. అనంతరం పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుచేసినట్లు పేర్కొన్నారు. దీంతో రైతులు పండించిన పంటను ప్రభుత్వ